40.

# భగవంతుని ప్రేమ నిత్యము, శాశ్వతము

**నిర్గుణో నిష్క్రియో నిత్యోనిర్వికల్పో నిరంజనః**
**నిర్వికారో నిరాకారో నిత్యముక్తో-స్మి నిర్మలః**

## ప్రేమయే ఆత్మ

గుణములు లేనిది, ఎట్టి కర్మలు ఎరుగనిది, నిర్వికారమైనది, ఆకారము లేనిది అనేక ప్రయత్నముల ద్వారా తన నిర్మలత్వము, నిస్వార్థత్వము, నిశ్చలత్వము ప్రకటింపలేనిది ఒకటి ఉన్నది. అదియే ప్రేమ. ఈ ప్రేమకే 'ఆత్మ' అని పేరు పెట్టారు. ఇట్టి పవిత్రమైన ప్రేమతత్త్వమును నిర్గుణో నిర్వికల్పో, నిరాకారో ఇట్టి గుణము లేనిది, చర్యలులేని, నిరాకారమైన ప్రేమతత్త్వాన్ని మానవుడు ఏరీతిగా గుర్తించగలడు. ఈ ప్రేమ బుద్ధి యొక్క వ్యాయామము కాదు. మానసిక మార్గము కాదు. స్వప్నమునందలి ప్రతిబింబము కాదు. కానీ అన్నింటి యందు ప్రాణ సమానమైన సత్యము దీని స్వభావము. ప్రేమను గురించి అనేకమంది పెద్దలు, పండితులు, బాలురు, బాలికలు అనేక విధములుగా ప్రచండ సంకీర్తనలు, ప్రచండమైన ఉపన్యాసములిస్తూ వినియోగ పరుస్తుంటారు కాలమును. అయితే ఈ ప్రేమ స్వరూపము ఎట్లా ఉంటుంది? ఆచరణ రూపమైన స్వరూపములో ఇది మనకు సాక్షాత్కరిస్తుంది. ప్రేమను వర్ణించుటకు కవిత్వము చాలదు, భాషలేదు. **"యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ"**. మనస్సుకు గానీ, వాక్కునకు గానీ అతీతమైనది. యిట్టి ప్రేమతత్త్వాన్ని అనేకవిధములుగా మహనీయులు ప్రపంచములో చాటుతూ వచ్చారు. అయితే ఈ ప్రేమస్వరూపము ఎట్టిదంటే ఇదే భగవత్స్వరూపము అని. ఈ భగవంతుడు ఏవిధంగా ఉంటాడు. భగవంతుడు ఎక్కడుంటాడు. ఏ రూపములో దర్శించాలి. ఏ మార్గములో వెతకాలి అని అనేక మంది అనేక ప్రశ్నలు వేస్తూ అనాది కాలమునుండి కూడా దైవత్వము గురించి చాలా సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. కానీ దైవత్వమును వర్ణించుటకు వీలుకాదు. **"వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః**

sri sathyasaivachanamrutam

**పరస్తాత్"** అని చెప్పింది వేదము. ఈ దైవత్వము అవాఙ్మానస గోచరమైనది. ఇట్టి ప్రేమ స్వరూపమైన దైవత్వాన్ని ఏరీతిగా గుర్తించాలి. జగత్తులో తల్లి ప్రేమిస్తుంది, తండ్రి ప్రేమిస్తాడు, భార్య ప్రేమిస్తుంది, బంధువులు ప్రేమిస్తారు. అనేక రకములైన ప్రేమలు అందుకుంటుంది యీ ప్రేమ. ఈ విధమైన ప్రాకృత ప్రేమయందు, లౌకికమైన ప్రేమయందు, లౌకిక జగత్తునందు ప్రేమ అనేక రూపాలు ధరిస్తుంది. ఈ ప్రేమ స్వార్థము, స్వప్రయోజనము లేనిది. దైవము ఏరీతిగా అందరిని ప్రేమిస్తున్నాడో ఆ తత్వమునే ప్రతిమానవుడు ప్రేమించటానికి ప్రయత్నించాలి. ఎందుకనగా **'మమైవాంశో జీవలోకే జీవభూత సనాతనః'**. మీరందరు నా అంశమే అన్నాడు భగవంతుడు. కనుక నేను ప్రేమించినట్టుగా మీరు కూడా అందరినీ ప్రేమించాలి. అందరినీ ఆనందపర్చాలి. అందరియొక్క ప్రేమను మీరందుకోవాలి. కానీ అది యీనాడు ఎక్కడ జరగటం లేదు. దైవప్రేమ స్వార్థరహితమైనది. ఫలరహితమైన ప్రేమ అందిస్తుంటాడు భగవంతుడు. కనుక మానవుడు యిట్టి ప్రేమను అందించాలంటే "మమైవాంశో" అనే దానిని చక్కగా విశ్వసించాలి. నా యందున్నది నీయందున్నది దైవాంశమే అనే సత్యమును చక్కగా గుర్తించాలి. గుర్తించటమే కాదు విశ్వసించాలి. హృదయపూర్వకంగా విశ్వసించి నప్పుడు యీ ప్రేమను అందరికి పంచుటకు సులభమవుతుంది. ఈనాటి యిట్టి పవిత్రమైన, నిశ్చలమైన, నిర్మలమైన ప్రేమతత్వాన్ని జగత్తునకు పంచటం లేదంటే మమైవాంశో అన్న మాటపై చక్కని విశ్వాసము లేదన్నమాట. నిజముగా నిశ్చలమైన, నిర్మలమైన విశ్వాసమే ఉంటే మీరు ప్రేమించక తప్పదు. ఈ ప్రేమ ఎటువంటిది అనగా దిక్సూచి యంత్రము వంటిది. ఇది ఎక్కడ పెట్టినా దీని ముల్లు ఉత్తర దిశకే ఉంటుంది. అదే విధముగా దైవప్రేమ ఏ ప్రదేశమునందు, ఏ పరిస్థితుల యందు, ఏ దేశమునందుండినా దైవమువైపుకే మరలి ఉంటుంది. ఈ ప్రేమకు దేశకాల పాత్ర ప్రభావము ఏమాత్రము వర్తించదు. ఇట్టి పవిత్రమైన ప్రేమతత్వము అర్థము చేసుకోటమే దైవత్వమునకు ప్రధాన చిహ్నము.

**ఆత్మయే అన్నిటికి మూలాధారము**

దైవమునకు యిట్టి రూపము, అట్టి రూపము అని వర్ణించలేరు. ఒక చిన్న ఉదాహరణ. ఈనాడు మానవుడు సినిమాలో అనేకరకములైన అనుభూతులు పొందుతుంటాడు.

sri sathyasai vahini amrutam

సినిమాలు చూడని వ్యక్తి యీ జగత్తులో లేడనే చెప్పవచ్చు. అయితే ఈ సినిమా హాలులో ప్రవేశించినప్పుడు మన కంటి ఎదుట ఒక తెల్లటి తెర (screen) ఉంటుంది. దానిని చూచి మీరు తృప్తిపడరు. కొంతసేపు అయిన తరువాత సినిమా start అవుతుంది. ప్రొజెక్టరు నుండి బొమ్మలన్నీ screen పై పడుతుంటాయి. ఈ బొమ్మలు action చేత, dance చేత తెరపై పడుతుంటాయి. ఈ బొమ్మలు పడినప్పుడు యీ screen ఎక్కడుంది? Screen లేకపోతే బొమ్మలు మనకు కనిపించునా? చూడటానికి వీలుకాదు. అన్ని బొమ్మలు కనిపింపచేసేది ఆ స్క్రీనే. అయితే ఈ బొమ్మలు వచ్చినప్పుడు ఆ screen యీ బొమ్మలలో కూడా చేరి ఉంటున్నాది. బొమ్మలు లేనప్పుడు, ఉంటున్నాది. బొమ్మలు వచ్చినప్పుడు ఉంటున్నాది. అయిన తర్వాత ఉంటున్నాది. దీనినే వేదమునందు **"అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః"** అన్నారు. ఈ బొమ్మలందు ఈ ఆత్మ అనే తెల్లని తెర అంతర్లీనమై ఉంటున్నాది. బొమ్మలన్నింటికి మూలాధారమైనది యీ స్క్రీనే. Screen లేక బొమ్మలు కనిపించవు. బొమ్మలయందు కూడా screen లీనమై ఉంటున్నాది. కనుక "సర్వంవిష్ణుమయం జగత్" అన్నారు. బొమ్మలయందు యీ దివ్యత్వము ఉన్నది. బొమ్మల వెనుక యీ దివ్యత్వము ఉన్నది. దీనికి ఎవరు రూపాన్ని నిర్ణయించగలరు. ఈ ఆత్మ అనే screen పై జగత్తు అనేది మనకు కనిపిస్తుంటుంది. ఈ ప్రేమ అనే స్క్రీనుపైనే విశ్వమనే జగత్తు గోచరమవుతున్నాది.

**అంతా ఉంటే ఆత్మ ఎందుకు గోచరించదు?**

ఈ ప్రేమనే ప్రతిమానవుని యందు ఆత్మ అనే స్వరూపములో లీనమై ఉంటున్నాది. నీయందున్న ప్రేమకు ఏ రూపాన్ని నిర్ణయించగలవు. ఇది వీలు కాదు. కనుక మొట్టమొదట తనను తాను గుర్తించుకోటానికి ప్రయత్నించాలి. ఈవిధమైన ఆత్మస్వరూపమునకు ఒక నామము, రూపము లేదు. దైవమునకు అనేక నామములు, అనేక రూపములు. **'ఏక్‌ప్రభూకో అనేకనాం'** అని మీరే పాడుతుంటారు. కానీ అన్నింటికిని మూలాధార తత్త్వము ఆత్మయే. ఆత్మ నిర్మలమైనది, నిశ్చలమైనది, నిస్వార్థమైనది. అట్టి నిర్మలమైన ఆత్మయందే యీ జగత్తంతా సుస్పష్టంగా గోచరమవుతున్నది. ఈనాడు మనకు విశ్వమంతా గోచరమవుతున్నదంటే ఏదో ఒకటి ఆధారము ఉంటుండాలి. ఆ ఆధారమే



srisathyasaivachanamrutam

ఆత్మస్వరూపము. ఈ ఆధారమనే ఆత్మ లేక విశ్వమే మనకు గోచరించదు. వేదము **"పశ్యన్నపిచ న పశ్యతి మూఢో"** అనింది. ఓ మూఢుడా దైవత్వమనేది ఒకటి ఆధారముగా ఉంటున్నాది. ఆత్మతత్త్వమే ప్రతిరూపమందు ప్రతిబింబిస్తున్నాది. కేవలం reflection కాదు. Reaction, resound ఉంటున్నాది. ఇట్టి దైవ స్వరూపాన్ని ఏరీతిగా నీవు గుర్తించగలవు? కేవలం విశ్వసించు, అనుసరించు, ఆచరించు, అనుష్ఠించు. ఆనందమును అనుభవించు. ఈ విధమైన తత్వాన్ని మనం గుర్తించుకోవాలంటే, దైవము ఎక్కడున్నాడని విచారిస్తే ఎంతో విచిత్రముగా ఉంటుంది. వనములో ఉన్నాడు భగవంతుడు. భవనములో ఉన్నాడు భగవంతుడు. మదిలో ఉన్నాడు భగవంతుడు. ఎదలో ఉన్నాడు భగవంతుడు. గృహములో ఉన్నాడు భగవంతుడు, thoughts లో ఉన్నాడు భగవంతుడు, మాటలో ఉన్నాడు భగవంతుడు, ఆటలో ఉన్నాడు భగవంతుడు, బాటలో ఉన్నాడు భగవంతుడు. సర్వత్రా ఉన్న భగవత్తత్వాన్ని ఏరీతిగా నిర్ణయించగలవు? భగవంతునితత్వము విచారించుటకు ప్రయత్నించకండి. కేవలం విశ్వసించి, ఆరాధించి, ఆనందాన్ని మీరు అనుభవించండి. దైవత్వమును చక్కగా గుర్తించుటకు చిన్న ఉదాహరణ: తల్లి స్వభావము ప్రేమ. అయితే ఈ ప్రేమకు రూపము చూపగలవా. ప్రేమకు రూపము లేదు. కానీ ప్రేమకు ఆధారమైన తల్లియే ప్రేమస్వరూపము. అదే విధముగా నిజమైన ప్రేమకి రూపము చూపలేవు. ఆ తల్లియే లేక నీవు ఎక్కడివాడవు. నీవు యీ ప్రేమను ఏరీతిగా అనుభవించేవాడవు. అనుభవించలేవు. అదేవిధముగా ఆత్మతత్త్వము, వెనుక భాగమున ఉండటం చేత మానవుడు ప్రేమ, ఆత్మ అనే దానిలో ప్రతిబింబింప చేస్తున్నాడు. ఈ జగత్తంతా reflection, reaction, resound అన్నింటికి reality అనే ఆత్మ ఒక్కటే. ఆ reality ని యీనాడు మర్చిపోతున్నాం మనము. reflection ని చూస్తున్నాం, reaction చూస్తున్నాము, resound వింటున్నాము. దీనిలోనే మనం ఆనందించాలి. అయితే ఒక action ఉంటే కదా reaction వస్తున్నాది. ఒక సౌండు ఉంటే కదా resound వస్తున్నాది. కనుక ఈ సౌండు ఎక్కడో ఉన్నాది. అది సర్వత్రా ఉండేదైనప్పటికిని మనకు గోచరం కావటం లేదు. ఎప్పుడు దీనిని చూడగలవు? పరిపూర్ణ విశ్వాసము పెట్టుకొని పవిత్రమైన ప్రేమతో స్వార్థరహితమైన ప్రేమతో దైవాన్ని ప్రార్థిస్తే తప్పక నీకు సాక్షాత్కరిస్తుంది, యీ ప్రేమతత్త్వము. కానీ భగవంతుడు అని పేరు

sri sathyasai vahini

చెబుతున్నావు. భగవంతుని చూడాలని ఆశిస్తున్నావు కానీ విశ్వాసము ధృఢమైనదిగా లేకపోవటం చేత ఈ సత్యతత్వాన్ని నీవు గుర్తించుకోలేక పోతున్నావు. కనుక అన్నింటికి మొట్టమొదట నమ్మకము చాలా అవసరము.

**నమ్మకమనే రెండు నయనమ్ములే లేని**
**అంధులైరి మనుజులవని యందు**

నమ్మకమే లేనప్పుడు దేనిని నీవు అనుభవించగలవు? మొట్టమొదట నమ్మకం కావాలి. అదియే పునాది. అదియే self confidence. ఆ self confidence అనే పునాది ఉండినప్పుడే self satisfaction అనే wall నిర్మించవచ్చు. ఈ self satisfaction అనే wall వేసినప్పుడే self sacrifice అనే roof నిర్మించవచ్చు. ఈ self sacrifice అనే roof వేసినప్పుడు self realisation అనే life అక్కడ నివసిస్తుంది. Roof లేక ఎవరు యింటిలో నివసించరు కదా. Wall లేక roof వేయలేరు కదా, పునాది లేకుండా wall కట్టరు కదా. కాబట్టి అన్నింటికి పునాది చాలా అవసరం. అదే self confidence నమ్మకమనేది ఉండాలి. నమ్మకము లేక ఎన్ని ఉండి ప్రయోజనం ఏమిటి?

**సౌఖ్యమనుభవింప జాలని నరులకు**
**ఎంత కలిగియున్న ఏమి ఫలము**
**నీరు గతుకు కుక్క నీరెంత పారినా**
**ప్రీతి కలుగబోదు పిసినిగొట్టు**

ఈనాడు మానవులు చాలా పిసినారులుగా ఉంటున్నారు. కించిత్తైనా త్యాగము వారియందు కనిపించదు. ప్రేమ ఉండినట్టు నటిస్తున్నారు. గానీ ప్రేమ ఉండినట్టు వారే గుర్తించరు. మన Vice Chancellor చెప్పారు thousands of mothers love అని. కానీ ఒక్క mother love ని గుర్తించలేని వారు thousand mothers love ఏరీతిగా గుర్తిస్తారు. ఒక్క mother ప్రేమను మీరు గుర్తించండి. దానికి +,+,+ చేస్తే thousand అవుతుంది, మిలియన్సు అవుతుంది.

**పేర్లు వేరైనా ఆత్మ ఒక్కటే**

srisathyasaivachanamrutam

కనుక మొట్టమొదట ఒక్క తల్లి ప్రేమను మీరు గుర్తించండి. ఒక్క తల్లి ప్రేమను మీరు అనుభవించండి. అదియే యీ నవరాత్రి మాతృమూర్తి దివ్యత్వము. మాతృదేవి ప్రభావమేమంటే ప్రేమయే ఆమె ప్రాణము. ఈ ప్రేమయొక్క ప్రభావమే జగత్తుయొక్క పాండిత్యము. ఈ జగత్తుయొక్క పాండిత్యమే జగత్తు యొక్క వ్యవహారము. ఈ హృదయ సంస్కారమే జీవిత ప్రమాణము కనుక జీవితముయొక్క సంస్కారాన్ని మొట్టమొదట గుర్తించటానికి ప్రయత్నించాలి. ఏమిటి ఈ culture? Culture అనగా అభ్యాసములు అనుకుంటున్నాం మనము. అభ్యాసములు కాదు. హృదయము నుండి ఆవిర్భవించే దివ్యమైన స్వభావమే. ఈ ప్రపంచములో ఎన్ని పదార్థములున్నవో, ఎన్ని విధములైన చైతన్యశక్తి ఉన్నదో, ఈ చైతన్యశక్తి అంతయు ఒక్క హృదయమందే ఉన్నాది. కానీ ప్రమాణములు వేరువేరుగా కనిపించవచ్చు. ప్రధానమైన సంస్కారము ఒక్కటే. భగవంతుని హృదయములో ఒక్క దేహమనేది ఉన్నాది. ఈ దేహము యొక్క స్వరూపము ఎట్టిది? అదియే నిర్గుణం, నిరంజనం, సనాతనం. దీనికి ఎవరు పేరు పెట్టలేరు. భగవంతుని పేరు పెట్టాలంటే భగవంతుని ముందు ఉండాలి కదా. సృష్టే లేదు. కొన్ని కోట్ల సంవత్సరములంతా అంధకారముగానే ఉన్నాది. సూర్యచంద్రులు కూడా సృష్టింపబడలేదు. జీవరాశులు లేవు. ఏ రూపము కనిపించలేదు. తిరిగి కొన్ని లక్షల సంవత్సరములు వర్షము కురిసి సముద్రాలు తయారైనాయి. ఆ సముద్రములు తయారైనప్పుడు నదులు తయారయ్యాయి. అప్పుడే జగత్తునందు కొంచెం వెలుగు ప్రారంభమైంది. వెలుగు ప్రారంభమైన తరువాత సూర్య చంద్రాదులు కనిపించారు. ఇది అనేక కోట్ల సంవత్సరములు జరిగిన తరవాత మానవత్వము ప్రారంభమైంది. ఇట్టి దైవత్వాన్ని మానవుడు ఏరీతిగా గుర్తించుటకు వీలవుతుంది? మానవునియందున్న తమోగుణ తత్వము దూరం చేయాలి. భగవంతునికి ఒక్క గుణము లేదు. మీకందరికి తెలుసు. నీరు చాలా చల్లని, తెల్లని నీరుగా కనిపిస్తుంది. కానీ పవిత్రమైన, నిర్మలమైన నీరును ఎరుపు సీసాలో పోసినప్పుడు ఎఱ్ఱగా కనిపిస్తుంది. ఈ pure water black bottle లో పోసినప్పుడు black గా కనిపిస్తుంది. ఈ పవిత్రమైన నీరు తెల్లని సీసాలో పోసినప్పుడు తెల్లగా కనిపిస్తుంది. అయితే నీటిలో ఉన్నదా ఈ రంగు. కాదుకాదు. సీసా రంగు వలన ఈ నీరు ఆ రూపాన్ని

sri sathyasai vachanamrutam

ధరిస్తున్నాది. నీరు ఏనాటికి మారటం లేదు. దైవత్వమనే ఆత్మతత్త్వము ఎప్పుడూ నిర్మలంగానే ఉంటుంది, పవిత్రంగానే ఉంటున్నాది. రజోగుణ సంబంధమైన శరీరమునందు చేరినప్పుడు యిది red గా కనిపిస్తుంది. తమోగుణము కలిగిన మానవుని యందు యీ ఆత్మ చేరేటప్పటికి నల్లగా కనిపిస్తున్నాది. సాత్విక హృదయము కలిగిన మానవుని యందు చేరిన ఆత్మ పవిత్రమై pure గా కనిపిస్తుంది. ఈ రంగులన్నీ ఆత్మ రంగులు కాదు. ఆత్మ ప్రవేశించిన దేహము యొక్క రంగులు. భగవద్గీత యందు చెప్పినట్లుగా నాలుగు వర్ణములు సృష్టించానన్నాడు. 'చాతుర్వర్ణ్యం మయాసృష్టి' అన్నాడు. అయితే మనవారు అనుకోవటం బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర అని. వర్ణమనగా యిది కాదు. రష్యన్సు red గా ఉంటారు. బ్రిటీషువారు కొంచెం white గా ఉంటారు. జపాను వారు కొంచెం పచ్చగా ఉంటారు. ఆఫ్రికా వారు కొంచెం నల్లగా ఉంటారు. నాలుగు రంగుల లోపలే మిగిలిన రంగులన్నీ కలసిపోతున్నాయి.

**ఆత్మ నీలోనే నీవుగా ఉంది**

పిల్లలు భోజనం చేసే ముందుగా భగవంతుని ప్రార్థించి భోజనం ప్రారంభిస్తారు. ఏవిధంగా ప్రార్థిస్తున్నారు.

**బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్ బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం**
**బ్రహ్మైవ తేనగన్త వ్యం బ్రహ్మకర్మ సమాధినా**

బ్రహ్మార్పణం చేస్తున్నామంటున్నారు. ఈ బ్రహ్మ లోపలున్నాడు కదా. అందువల్ల తక్షణమే జవాబు వస్తున్నది. ఏమని? నేనే జీర్ణం చేస్తున్నాను అని. నేనే లోపల ఉండి అనేకవిధములుగా కాపాడుతున్నాను. నాలుగువిధములుగా తింటున్నాను. ఒకటి మింగటం, రెండవది నమలటం, మూడవది చప్పరించటం, నాల్గవది మెత్తదనం చేసుకోవటం.

**అహంవైశ్వా నరోభూత్వా ప్రాణినాం దేహమాశ్రితః**
**ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్**

నేనే వైశ్వానరరూపంలో నీలో ఉంటున్నాను అన్నాడు. లేకపోతే నీ కడుపులోకి పోయిన

sri sathyasai vachanamrutam

దానిని ఎవరు జీర్ణము చేస్తున్నారు. దేహములో సంచరించే రక్తమునకు ఆక్సిజను ఎవరిస్తున్నారు. ఏ మిషను పనిచేస్తున్నది? 24 గంటలు నీ గుండె కొట్టుకోటానికి ఎవరు మిషను పెట్టారు. అంతా భగవంతుని సృష్టియే. అగమ్య గోచరమైనది. ఎవరు అర్థము చేసుకోటానికి అర్థము కానిది. ఇలాంటి సృష్టి భగవంతుడు సృష్టించి ఈ సృష్టియందు మానవత్వాన్ని ప్రత్యేకంగా సృష్టించి, ఇట్టి మానవత్వానికి తగిన తెలివితేటలు కూడా అందించి, ఈ తెలివితేటలతో ప్రత్యేక జ్ఞానాన్ని అందించారు. దీనినే వేదము "ప్రజ్ఞానం బ్రహ్మ" అనింది. Constant Integrated Awareness మార్పు చెందనిది. ఏ సమయమునందైనా నిశ్చలంగా ఉండేది. అది ఏవిధంగా మార్పులు చెందకుండా ఉండేది. అలాంటి బుద్ధిని అందించాను.

**మేధాశక్తి - బుద్ధిశక్తి**

ఒకానొక సమయంలో విక్రమాదిత్యుడు అనేకమంది పండితులను పిలిపించి మేధాశక్తి గొప్పదా లేక బుద్ధి గొప్పదా అని విచారణ చేస్తూ వచ్చాడు. అనేకమంది మహాపండితులు ఈ సమావేశములో ప్రవేశించి ప్రతిఒక్కరు మేధాశక్తి గొప్పది కాదు బుద్ధియే గొప్పది అన్నారు. అంత గొప్పదైన బుద్ధిని ఎవరు గుర్తించుకోలేకపోతున్నారు. మేధాశక్తి తెలివితేటలతో అప్పటికప్పుడు వచ్చిపోయేదే. అది శాశ్వతంగా ఉండేది కాదు. అది కేవలం ప్రాకృతమైన మేధాశక్తి, లౌకికమైన మేధాశక్తి, ప్రపంచమును గుర్తింపచేసే మేధాశక్తి. కానీ బుద్ధి అదికాదు. అది ఎవరు గుర్తించుటకు వీలుకాదు. నిత్యానిత్యపరిశీలనాశక్తి బుద్ధి అనుకుంటున్నాం. కాదుకాదు. నేను మొదలు చెప్పాను. ఈ బుద్ధికి ఐదు అంశములు ఉంటున్నాయి. మొట్టమొదటిది శ్రద్ధ. రెండవది ఋతము. మూడవది సత్యము. నాల్గవది యోగము. తరువాత మహత్తత్త్వము. ఇలాంటి శక్తులతో కూడినది యీ బుద్ధి. ఇన్ని శక్తులతో కూడిన బుద్ధి ఏవిధంగా తక్కువని చెప్పుకోవచ్చు. కానీ ఈ జగత్తునందు అంత సత్యమును గుర్తించుకోలేని మానవులు కనుక ఏమైనా తప్పు పనిచేస్తే నీకు బుద్ధి లేదురా అంటారు. చిన్న చిన్న పనులకంతా బుద్ధిపైన ఆధారపడుతున్నారు. మంచికార్యము చేస్తే "వీడు బుద్ధిమంతుడురా" అంటున్నారు. ఆ పిచ్చి కార్యాలచేత బుద్ధిమంతుడైనాడా వీడు. దీనికి బుద్ధి అనిపేరు పెట్టడం సార్థకం కాదు. ఇది



srisathyasaivachanamrutam

బుద్ధియే కాదు, ఇది మేధాశక్తి. అన్నింటికంటె గొప్పదైనది ఆత్మస్వరూపములో ఉండినదే constant integrated awareness. కనుక వేదమునందు "ప్రజ్ఞానం బ్రహ్మ" అని నిర్ణయించారు. **"అహం బ్రహ్మాస్మి"** అన్నారు. అది నేనే. ఏది బుద్ధి? కనుక **"బుద్ధి గ్రాహ్యమతీంద్రియం"** అన్నారు. అన్ని యింద్రియములకంటె బుద్ధి చాలా అతీతమైనది. ఈ ప్రాకృతమైనది బుద్ధి కాదు. లౌకికమైనది బుద్ధి కాదు. భౌతికమైనది బుద్ధి కాదు. నివృత్తికి సంబంధించినది బుద్ధి. దీనిని ప్రవృత్తికి సంబంధించిన దానిలో ప్రవేశపెట్టి బుద్ధిని ఉపయోగపెట్టుకొని కాలం గడుపుతున్నాం.

## ప్రేమ ప్రాణసమానం

అన్నింటికంటె ప్రధానమైనది ప్రేమతత్త్వము. ఈ ప్రేమయే ఆత్మ. ఈ ప్రేమయే జ్ఞానము. ఈ ప్రేమయే శాంతి. ఈ ప్రేమయే ధర్మం. ఈ ప్రేమయే అహింస. ఈ ప్రేమ ఎక్కడున్నదో అక్కడ ఏమాత్రం అహింస ఉండదు. ఈ ప్రేమ ఎక్కడ ఉంటున్నదో అక్కడ అశాంతి ఉండటానికి వీలులేదు. ఎక్కడ ప్రేమతత్త్వము ఉంటుందో అక్కడ అసత్యమే చేరదు. మానవుని హృదయము ఒక్కటే. Not double sofa, not musical chair. ఆ ప్రేమ ఆ హృదయము ఉంటే ఏ పిచ్చి భావాలు అందులో ప్రవేశించవు. కనుక ప్రేమలో సర్వము లీనమైపోతున్నాయి. అన్నింటికి ప్రాణసమానమైనది ప్రేమతత్త్వము. ఇలాంటి ప్రేమస్వరూపాన్ని మనం ఈనాడు మర్చిపోయి లౌకికమైన ప్రేమలు పెంచుకొని జీవితాన్ని కేవలము ప్రాకృతమైన ప్రేమగా గడుపుతున్నారు. తల్లిప్రేమకు వాత్సల్యమంటున్నారు. భార్య ప్రేమకేమంటున్నారు, మోహమంటున్నారు. బంధుప్రేమకు ఏమంటున్నారు, అనురాగమంటున్నారు. పదార్థ ప్రేమను యిచ్ఛ అంటున్నారు. కానీ యిది ప్రేమ అని చెప్పటం లేదే. కేవలం భగవంతుని ప్రేమ మాత్రమే ప్రేమ అన్నారు. దీనికి ప్రేమ అనే పదము ఉపయోగించటం లేదు. తల్లి బిడ్డను ప్రేమిస్తే వాత్సల్యం అంటారు. వాత్సల్యం అక్కడ సార్థకమైన పేరు. బంధువులు ప్రేమిస్తే అబ్బ అతనికెంత అనురాగము అంటారు. ఒక వస్తువును ప్రేమిస్తుంటే ఎంత యిచ్ఛ దానిపైన అంటారు. అక్కడ ఎందుకు ప్రేమ అనే పదమును ఉపయోగించటం లేదు. ఈ ప్రేమ అనే పదము ఒక్క దైవస్వరూపానికి తప్ప మరొకదానికి ఉపయోగించుకోటానికి అధికారమే లేదు.

srisathyasaivachanamrutam

## ప్రేమ - రామ - సాయి

ఈ ప్రేమ రెండక్షరముల పదమే. ఈ రెండక్షరములే సర్వత్రా వ్యాపించి ఉంటున్నాయి. మరొక ఉదాహరణ. ప్రాచేతసుడనే వాల్మీకి నూరుకోట్ల రామాయణ శ్లోకాలు వ్రాసాడు. కానీ ఈ రామాయణము వలన మానవత్వము సార్థకమవుతుంది, ఎవరు చదువుతారో, ఎవరందుకుంటారో, ఎవరు స్మరిస్తారో, ఎవరు జపిస్తారో, ఎవరు ధ్యానము చేస్తారో అట్టి వారికి జన్మరాహిత్యమవుతుంది అన్నారు. ఈ వార్త విన్నంత మాత్రమున దేవతలు, రాక్షసులు, మానవులు ముగ్గురు బ్రహ్మ దగ్గర ప్రవేశించారు. స్వామీ మాకు యీ రామాయణములో భాగము యివ్వమన్నారు. బ్రహ్మ చెప్పాడు. నాకు ఎవరిపైనా ప్రత్యేక అభిమానము లేదు. నాకు అందరు సమానులే. ఇదుగో నూరుకోట్ల శ్లోకములు మూడు లోకములకు పంచి పెడతానన్నాడు. అప్పుడు అందరు చాలా సంతోషించారు. భేదరహితమైన వాడు బ్రహ్మ. వాంఛారహితుడైన వాడు బ్రహ్మ. అని గుణములు వర్ణించుకుంటూ వచ్చాడు. మూడు భాగములు చేసి 33, 33, 33 కోట్ల శ్లోకములు ముగ్గురికి పంచాడు. ఒక్క శ్లోకం మిగిలింది. శ్లోకాన్ని ఎట్లా పంచేది? ఈ శ్లోకములో ఎన్ని అక్షరాలున్నాయో విచారణ చేశాడు. శ్లోకములో 32 అక్షరాలున్నాయి. మూడు లోకముల వారికి ఎట్లా పంచేది? దేవతలకు 10 అక్షరములు, మానవులకు పది అక్షరములిచ్చాడు. రాక్షసులకు 10 అక్షరములిచ్చాడు. ఇంక రెండక్షరాలు మిగిలాయి. ఎట్లా యిచ్చేది? అప్పుడు చెప్పాడు. నాయినా అందరికి సమానంగా పంచుటకు వీలుకాదు. ఈ రెండక్షరములే రామ, కృష్ణ, శివ, హరి, సాయి, బాబా అని పేరు పెట్టి నిరంతరము స్మరించుకోండి అన్నారు. అన్నింటికి మూలాధారామైన తత్వము రెండే. అదియే ఆత్మతో కూడిన ప్రేమ, ప్రేమతో కూడిన ఆత్మ. ఇది ఒక్కటే ప్రతి హృదయమందు permanent గా ఉండేది. మిగిలినవన్నీ మార్పు చెందేవే. ప్రేమతత్వముతో కూడిన మానవుడు భగవంతుని ద్వారా విన్న పదములను మమైవాంశో అన్నాడు, అనగా మీరందరు నా అంశమే అన్నాడు. దీనినే మనస్ఫూర్తిగా విశ్వసించాలి. హృదయ పూర్తిగా నమ్మాలి. నమ్మినందుకు follow చేయాలి. ఇది ప్రేమ అనే రూపములో వచ్చింది. ఈ ప్రేమచేత మనం జగత్తును ప్రకాశింప చేయాలి. ఈ ప్రేమచేత జగత్తును శాంతిపరచాలి. ఈ ప్రేమచేతనే విశ్వాన్ని మనం ధర్మంగా

srisathyasaivachanamrutam

మార్చాలి. ఈ ప్రేమ చేతనే అహింసగా మనం మార్చాలి.

**సమ్యక్ దర్శనం**

**'అహింసాపరమో ధర్మః'** అన్నాడు బుద్ధుడు. అతను అనేక సంవత్సరములు తపస్సు చేశాడు. కట్టకడపటికి ఏమీ గుర్తించుకోలేకపోయాడు. అనేకమంది పెద్దలను దర్శించాడు. అనేక బోధలంతా విన్నాడు. కానీ ఏమాత్రం తనకు అర్థము కాలేదు. అప్పుడు తాను యోచన చేశాడు. అన్నింటికి మూలకారణం సమ్యక్‌దృష్టి అన్నాడు. పవిత్రమైన దృష్టి ఉంటే సర్వము పవిత్రముగానే మారిపోతాయి అన్నాడు. సమ్యక్ దృష్టి వస్తే సమ్యక్‌భావం ఏర్పడిపోయింది. సమ్యక్ భావం అనేటప్పటికి సమ్యక్ వాక్ వచ్చింది. సమ్యక్ వాక్ వచ్చేటప్పటికి సమ్యక్ కర్మ అయింది. సమ్యక్ కర్మలే సమ్యక్ సాధన అన్నారు. పవిత్రమైన భావములు పెట్టుకున్నప్పుడు అదే కర్మగా మారుతుంది. ఆ కర్మయే సాధనగా మారుతుంది. భగవద్గీతయందు **"కర్మణ్యేవ అధికారస్తే మా ఫలేషు కదాచన"** అన్నారు. కర్మ ద్వారానే సరైన ధర్మము మనము గుర్తించాలి. **"కర్మాను బంధీని మనుష్యలోకే"** మనిషిని బంధించినది కూడా కర్మయే. కనుక సత్కర్మలు ఆచరించాలి. ఆ సత్కర్మలయందే సద్భావములు ఉంటున్నాయి. ఈ సద్భావమునందే సత్ప్రేమ ఉంటున్నాది. ఈ సత్ప్రేమయందే సత్‌దృష్టి ఉంటున్నాది. సమ్యక్ దృష్టి, సమ్యక్ భావం, సమ్యక్ కర్మ, సమ్యక్ వాక్, సమ్యక్ సాధన ఈ ఐదింటిని మనం పంచభూతములుగా తీసుకోవాలి.

**పంచకోశ వివరణ**

ప్రతి మానవునియందు పంచకోశములుంటున్నాయి. మొట్టమొదటిది అన్నమయకోశము, సమ్యక్‌దృష్టి. అన్నమయకోశమైన దేహాన్ని మనం చూడగలుగుతున్నాం. మనస్సును చూడలేం. రెండవది ప్రాణమయం. ప్రాణమయమును కూడా చూడలేము మనం. అదియే మనకు అంతర్భూతమై ఉన్నది. ఆ ప్రాణమే ఈ దేహాన్ని కాపాడుతూ వచ్చేది. మూడవది సమ్యక్‌కర్మ. అదియే మనస్తత్వము ద్వారా యీ కర్మలు ఆచరింపచేస్తున్నాది. ఈ కర్మలవల్ల భావం అభివృద్ధి అవుతుంది. భావనవల్ల సమ్యక్‌సాధన ఏర్పడుతుంది. మొట్టమొదట అన్నమయకోశమైన దేహాన్ని సంరక్షించుకో. ఈ అన్నమయ

sri sathyasai vachanamrutam

కోశమైన దేహాన్ని పవిత్రమైన మార్గములో ప్రవేశపెట్టాలి. ధర్మమార్గములో దీనిని ప్రవేశపెట్టాలి. కర్మలు ఆచరించాలి. దేహమిచ్చాడు కదాయని కూర్చుంటే లాభం లేదు. ఈ దేహాన్ని కూడా అపవిత్రం చేస్తున్నారు. ఎందు నిమిత్తమై యీ దేహము భగవంతుడు అందించాడో గుర్తించుకోటానికి ప్రయత్నించటం లేదు. Loading , unloading యిదేనా మానవుని దేహము. తిన్నందుకు జీర్ణమయ్యే లోపల పవిత్రమైన కర్మలు ఆచరించాలి. కర్మాచరణ నిమిత్తమై నీ దేహాన్ని పుష్టిగా నీవు భావించుకో. తిన్న అన్నం కర్మలో ప్రవేశపెట్టాలి. Food ఎలాంటిదో head అలాంటిది. Head ఎలాంటిదో God అలాంటివాడు. నీ food ను సక్రమమైన రీతిగా పుచ్చుకోవాలి. సాత్విక ఆహారం తీసుకోవాలి. సాత్విక కర్మలు ఆచరించాలి. సాత్విక సంగము చేరాలి. సాత్వికమైన సాధనలు మనం చేయాలి. ఎవరు ఏవిధమైన పరిస్థితిలో ఉండినా పదిమందిలో నీవు కలవాలి. సాధ్యమైనంత వరకు సమాజానికి మేలు చేయటానికి కృషిచేయ. సత్కర్మలాచరించు. సదాచారములో మునుగు. సచ్చింతనలు చేయి తద్వారా, సత్కర్మలు దేహము ద్వారా, సదాచారములు హృదయము ద్వారా, సచ్చింతన నోటి ద్వారా. అదియే త్రికరణశుద్ధి. హృదయము, చేయి, నోరు యీ మూడింటి ఏకత్వమే త్రికరణ శుద్ధి అన్నారు. హృదయము, వాక్కు, చేయి యీ మూడింటి ఏకత్వము కావాలి. దీని నిమిత్తమై మానవాకారము వచ్చింది అనే సత్యము గుర్తించాలి.

### సర్వకర్మ భగవత్ప్రీత్యర్థం

ఏపని అయినా చేయి, సర్వకర్మ భగవత్ప్రీత్యర్థమని భావించు. ఇవన్నీ భగవంతుని కర్మలే. భగవంతుని ఆజ్ఞ లేక ఏదీ జరగటానికి వీలు లేదు.

**కదలదు నీదు సంకల్పము లేనిదే గడ్డిపోచయున్**
**అదియు నిదియు ననగనేల పిపీలకాది బ్రహ్మపర్యంతము నీవె**
**అది ఎరుంగరు మది గలంగరు భువిని కొందరు**
**వివేకమున వర్తించెదమని కడు విఱ్ఱవీగెదరు గాని**
**చివరి కేవేళ ఏమి సంభవించుకో తెలియజాలరు ఎంతవారలైనా**

sri sathyasai vachanamrutam

ఇవన్నీ మానవత్వానికి భగవంతుడిచ్చిన gifts. భగవంతుని gift ని మనం ఎంత దుర్వినియోగం చేస్తున్నాం. చాలా పాపం.

**పాపమనగ వేరు పరదేశమున లేదు**
**తాను చేయు పనుల దగిలియుండు**
**పుణ్యమనగ వేరు పరదేశమున లేదు**
**తాను చేయు పనుల దగిలి యుండు**

అంతా మన action లోనే చేరి ఉన్నాది. మంచి చేస్తే మంచి ఫలితము వస్తుంది. చెడ్డ చేస్తే చెడ్డ ఫలితము వస్తుంది. భగవంతుడిచ్చిన యీ దేహాన్ని, ఈ బుద్ధిని, మనస్సును, ఈ ప్రాణమును సద్వినియోగం చేయాలి.

**సాధన అనగానేమి?**

సాధన ఏమిటి? సేవయే సాధన. సమాజ సేవకు మనం పూనుకోవాలి. పదిమంది brothers అయినవారికి, sisters కి సేవలు చేయాలి. ఈ విధమైన సేవలో మీరు పాల్గొన్నప్పుడే మీ జన్మ సార్థకమవుతుంది. ఏ సాధనలు చేయటానికి వీలు కాకపోయినా సేవ చేయండి. ఎవరికి సేవ చేస్తున్నా భగవత్సేవగా భావించుకో, కానీ యీనాడు ఎక్కడ సేవచేసినా ఎంత వస్తుంది, ఎంత వస్తుందనే ధనాశ చాలా పెరిగిపోయింది.

**ధనమెచ్చిన మదమెచ్చును**
**మదమెచ్చిన దుర్గుణంబులు మానక హెచ్చున్**
**ధనముడిగిన మదము దాగును**
**మదముడిగిన దుర్గుణంబు మానును వేమా**

ధనము పెరిగే కొలది దుర్గుణాలు పెరిగిపోతున్నాయి. వాంఛలు పెరిగే కొలది దుఃఖములు పెరుగుతున్నాయి. కానీ మానవుడు అర్థం చేసుకోటం లేదు. కోరికలు కోరుకుంటున్నాను అనుకుంటున్నాడు. కోరికలు ఎంత పెరుగుతాయో దుఃఖము కూడా అంత పెరుగుతుంది. సమస్త కోరికలు దుఃఖము నుండి పుట్టినవే. కోరికకు గర్భస్థానము దుఃఖమే. ఆ దుః

sri sathyasai vachanamrutam

ఖమునుండి పుట్టినది దుఃఖమునే యిస్తుంది గానీ ఆనందమునిస్తుందా? ఇవ్వటానికి వీలుకాదు. ఉన్న దానిలో తృప్తి పడు. ఎంత వుందో అంత సంతృప్తిగా ఉండు. ఆనందాన్ని నీవు అనుభవించు, పదిమందికి పంచు, భగవంతుడే నీకందిస్తాడు. అంతటి భక్తి నీకుంటే భగవంతుడే వచ్చి కనిపిస్తాడు. మన VC చెప్పాడు. హనుమంతుని లంకకు పొమ్మని చెప్పాడు రాముడు. హనుమంతుడు దగ్గరకు జాంబవంతుడు, సుగ్రీవుడు అందరువచ్చి ఏమిటి హనుమంతా నీవు కోతివి. ఏమాత్రం తెలివిలేకుండా ఉన్నావు. చెప్పిన తక్షణమే లంకకు పోవటానికి ఒప్పుకున్నావు. ఇంత పెద్ద సముద్రాన్ని నీవు ఏరీతిగా దాటగలవు? ఒక్కసారి నవ్వుతూ చెప్పాడు హనుమంతుడు, "పిచ్చివాడా! భగవంతుడు చెప్పాడంటే ఆ శక్తి కూడా తానే యిస్తాడు. ఆ శక్తియే తానివ్వకున్న నేను ఏవిధంగా పోగలను. ఆజ్ఞ యిచ్చాడు కనుక తగిన శక్తి తానే యిస్తాడు. తప్పక నేను వెడుతున్నాను" అన్నాడు. ఒక్కసారి రామా అని ఎగిరాడు. ఆ రామనామ మహిమతో లంక చేరిపోయాడు. భగవంతుడు ఏదైనా ఆజ్ఞ యిచ్చాడంటే ఏమో నేను చేయగలనా అని సందేహానికి ఏమాత్రం అవకాశం యివ్వకూడదు. ఆజ్ఞ యిచ్చినవాడు వానికి తగిన శక్తినే యిస్తాడు. ఆ నమ్మకం నీలో లేకపోటం చేత వెనుకంజ వేస్తున్నావు. నిజముగా చెప్పినట్టు చేసి చూడు. తప్పక విజయాన్ని సాధించగలవు. ఏమాత్రము అనుమానమునకు అవకాశము యివ్వవద్దు.

**కోరికలు తగ్గించుకోండి**

ఈనాడు సైన్సు పెరిగిపోతున్నాది. సైన్సు ఎంత పెరిగిపోతున్నాదో మానవునికి doubts కూడా అంత పెరిగిపోతున్నాయి. మేధావులకందరికి general knowledge zero. వారికే మాత్రం నమ్మకము ఉండదు. వారు అనుమానాలతో పరిశోధనలు చేస్తున్నారు. ఈ పరిశోధనలన్నీ అనుమానములోనే మునిగిపోతున్నాయి. మంచిదాన్ని వారు నమ్మనే నమ్మరు. ఈ తెలివితేటలు అభివృద్ధి అయ్యే కొలది నమ్మకం క్షీణించిపోతున్నాది. నేను అప్పుడప్పుడు పిల్లలకు చెబుతుంటాను. Less luggage more comfort make travel a pleasure. కోరికలు తగ్గించుకోండి. ఎంత కోరికలు తగ్గించుకుంటే అంత హాయిగా మీరు జీవించవచ్చు. ఎంత కోరికలు తగ్గించుకుంటే అంత జ్ఞాపకశక్తి మీలో పెరుగుతుంది. ఎంత కోరికలు తగ్గించుకుంటే అంత తెలివితేటలు పెరుగుతాయి. మనం



srisathyasaivachanamrutam

మంచి బుద్ధిమంతులుగా సరైన విషయాన్ని సాధించాలంటే కోరికలు కొంచెం తగ్గించుకోవాలి. కేవలం మేధాశక్తి కావాలని మీరు ఆశించకండి. ఉన్న మేధస్సును సద్వినియోగం చేసుకోండి చాలు. అప్పుడే ఆనందము కలుగుతుంది. అసంతృప్తి పొందకూడదు. ఎప్పుడూ తృప్తిగానే ఉండాలి. నేను అప్పుడప్పుడు చెపుతూ ఉంటాను. Happiness ఎక్కడుంది. Happiness is union with God. దైవముతో చేరినప్పుడు happy లభిస్తుంది. భగవంతుడు ఆనందస్వరూపుడే, అయితే ఎలాంటి ఆనందము.

**నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం**
**ద్వంద్వాతీతం గగన సదృశం తత్వమస్యాదిలక్ష్యం**
**ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం**

ఇట్టి ఆనందము భగవంతుని దగ్గరున్నప్పుడు ఎందుకు నీవు వెరవాలి. ఇట్టి ఆనందమయుడైన భగవంతుని దూరం చేసుకోవటం ఎంత దురదృష్టం.

**చిక్కినసాయిని వక్కలేయక చక్కచేసుకోండి**
**ఊరక చిక్కడు పర్తీశుని పాదసేవ చేయండి**
**భక్తిని పెంచి శక్తిని యిచ్చి ముక్తి చేర్చునండి**
**నేర్చుకోండి బుద్ధులన్నీ తీర్చుకోండి కర్మ**
**ఇతరుల మాటలు యింపుగ నమ్మి కొంప తీయకండి**

## Conscience ను నమ్మండి

ఎవరి మాటలు నమ్మకండి. Conscience నమ్మండి. ఈ conscience ను నమ్మిన తప్పక consciousness లో ప్రవేశిస్తారు. మొట్టమొదట conscience ను నమ్మండి. అదియే ఆత్మసాక్షి. ఆత్మను నమ్మిన వానికి ఎప్పుడు ఏవిధమైన కొరత ఉండదు. కనుక ఆత్మ విశ్వాసము పెంచుకొని దైనాన్ని ఆరాధన చేసి దైవత్వమే మీరు పొంది జగత్తుకంతా ఆదర్శము నిరూపించండి. అదియే మీ చదువులోని నిజమైన సారం.

**ఎంత చదువు చదివి ఏ రీతి ఉన్నను**
**హీనుడవ గుణంబు మానలేడు**

srisathyasaivacharamrutam

**తరచి తరచి చదువ తర్కవాదమె గానీ**
**పూర్ణజ్ఞానం బెపుడు పొందలేదు**
**చదువు చదువు చదివి చావంగ నేటికి**
**చావులేని చదువు చదవ వలయు**

అంతా తర్కవాదములతో పోతున్నారు. కాలము వ్యర్థము. కేవలం తెలివితేటల యొక్క ప్రభావము. అజ్ఞాన చిహ్నము. యిలాంటి వాదనలో మీరు ప్రవేశించకండి. వాదనవల్ల వైరము పెరుగుతుంది. Enimity ని పెంచుతుంది. ఈనాడు కావలసినది divinity. ఈనాడు మనకు కావలసినది purity. ఈనాడు మనకు కావలసినది ఆనందము. ఒక్క ఏకత్వాన్ని పొందాలి. Unity, purity, divinity మూడింటిని మనం సాధించాలి.

**దసరా యజ్ఞ పరమార్థము**

ప్రేమస్వరూపులారా! ఈ ఏడుదినములనుండి యజ్ఞము జరుగు తున్నాది. ఈ యజ్ఞం దేనికోసం చేస్తున్నాము. లోకక్షేమం కోసమనే భగవంతుని నామము సర్వత్రా వ్యాపించిపోవాలి. గాలి ఎక్కడ పోతున్నాది. ప్రపంచమంతా తిరుగుతున్నాది. చిన్న ఉదాహరణ చూడండి. ఢిల్లీలో రేడియో స్టేషనులో ఒక పాట పాడుతున్నాడు. ఢిల్లీ ఎంత దూరమున్నాది. శబ్ద తరంగములలో అదంతా వస్తున్నాయి. రేడియోలో ఢిల్లీ స్టేషను పెడితే తక్షణం వినిపిస్తుంది. ఇది ఎక్కడ నుండి వచ్చింది. ఈ విద్యుత్ తరంగముల ద్వారా వచ్చింది. ప్రపంచ మంతా విద్యుత్ తరంగములే. ప్రపంచమంతా అయస్కాంత తరంగములే. ప్రపంచమంతయూ సోలార్ తరంగములే. మనము చేసిన మంత్రముల ప్రభావమంతా ప్రపంచమంతా వ్యాపించిపోతాయి. దుశ్శబ్దములంతా అణగి పోతాయి. సుశబ్దములు పోషించబడతాయి. గాలిలో సుశబ్దములుండటం వలన పీల్చుకునే గాలిలో పవిత్రమైన భావాలు చేరిపోతాయి. ఎందుకనగా లోపల ఒక మంత్రమున్నాది. ఆ మంత్రము, ఈ మంత్రము చేరి ఏకత్వమైపోతుంది. మన దేహము ఒక యంత్రము, హృదయము తంత్రము, శ్వాసయే మంత్రము. ఇదే సోహం సోహం మంత్రం. "నేనే అది" అనగా I am God. ఇంతకంటె మంత్రం ఏమి కావాలి మనకి. ఇంతకంటె మంత్రం

sri sathyasai vachanamrutam

మరొకటి లేదు లోకములో. అన్ని మంత్రములన్నీ దీని యొక్క reflection, reaction, resound. ఇదియే real మంత్రం. అదే దైవత్వము యొక్క స్వభావము. **'అహం బ్రహ్మాస్మి'** అన్నారు. ఈ పవిత్రమైన మంత్రాన్ని మీరు స్మరించుకుంటూ, పవిత్రమైన జీవితాన్ని నడుపుకుంటూ పవిత్రమైన ఆదర్శమునందించి లోకాస్సమస్తా సుఖినో భవంతు అన్నట్లు లోకశాంతిని మీరు చేకూర్చండి. సమాజమనే పెద్ద రైలు పెట్టె లోపల youth దీర్ఘ ప్రయాణము చేస్తుంటారు. మిగిలిన వారు ప్రక్క స్టేషనులో దిగి పోతుంటారు. Youth పూర్తి ప్రయాణంసల్పుతారు. పూర్తి ప్రయాణం సల్పవలసిన youth ప్రపంచములో ప్రవేశించి అన్నివైపుల శాంతిని అభివృద్ధిపరచాలి. ప్రతి మానవునికి దివ్యత్వమును చక్కగా బోధించాలి. దైవభావాన్ని ఎట్టి కఠిన హృదయములోనైనా నాటాలి. ఆ భగవన్నామమనే బీజము ప్రతి హృదయములో నాటాలి. అప్పుడే ప్రపంచమంతా స్వర్గముగా మారిపోతుంది. ఈ స్వర్గము కావాలంటే ఎక్కడ నుంచి వస్తుంది. స్వర్గము కూడా మన యందే ఉన్నాది. ఆనందమే స్వర్గము.

**తన సంతోషమే స్వర్గము తన దుఃఖమె నరకమంద్రు**

మీరు అందరూ సంతోషంగా సేవలో ప్రవేశించి అతి శీఘ్రకాలములో దేశము యొక్క శాంతిని మీరు సంరక్షించాలి. ఒక్క భారతదేశమే నా దేశమని భావించకండి. అన్ని దేశముల వారు మనవారే. మన సోదరులు నివసించే ప్రదేశములలో శాంతి వుండాలి. all are brothers and sisters. అన్ని దేశములు సుక్షేమంగా ఉండాలి. ఆవిధంగా మీరు విశాల భావములు పెంచుకోండి.

**నిధి-సన్నిధి ఏది సుఖము?**

నీ భావము సముద్రమంత విశాలముగా మారాలి. చిన్న హృదయమని సంకుచితంగా పోవద్దు. విశాలమైన సముద్రముగా నీవు విశ్వసించి ఈ ప్రపంచమంతా శాంతి సుఖములు పొందాలి. అందరు దైవనామాన్ని స్మరించాలి. అందరు దైవత్వాన్ని వరించాలి. దివ్యత్వాన్ని పొందాలి అనే సత్సంకల్పము మీరు అభివృద్ధిపరచుకోవాలి. ఈవిధంగా ఉండినప్పుడు లోకసమస్తా సుఖినోభవంతు మీరు తప్పక వినగలరు, చూడగలరు, ఆనందించగలరు.

sri sathyasai vahini amrutam

అందరు సుఖంగా ఉంటారు. అందరు ఆనందంగా ఉంటారు. ఎవరికి ఏ కష్టములు ఉంటుండవు. అలాంటి అమృతమయమైన తత్వాన్ని మీరు అందిస్తూ రావాలి. దీనిని పురస్కరించుకొనియే ఉపనిషత్తులు **“శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రః”** అని పేర్కొన్నాయి. అటువంటి నీవు అనృత పుత్రుడుగా ఎందుకు మారాలి? పేరుకు తగినట్లు సార్థకత నిలబెట్టుకోవాలి. ప్రాచీన సాధకులందరు వారి వారి సార్థక నామాన్ని వారు పాటించుకుంటూ వచ్చారు. ఒకానొక సమయంలో త్యాగరాజుకు భోజరాజు పంపించాడు. అనేకరకములైన ధనము, తిండి పదార్థములు పంపించాడు. తాను చూచుకున్నాడు. **‘నిధి చాలా సుఖమా? ఈశ్వర సన్నిధి చాలా సుఖమా నిజముగ తెల్పుము మనసా’** అన్నాడు. ధనము ముఖ్యమా, ఈశ్వర సన్నిధి ముఖ్యమా! నాకు ఈ ప్రాపంచిక ధనము అక్కరలేదు. నాకు ఈశ్వరధనమే ఉండాలి. రాముడే నా ధనము. అతని పాదసేవ నా నిధి. నాకు వేరే ఏమి అక్కర లేదు, తీసుకుపొమ్మన్నాడు. అప్పుడు వారు చెప్పారు. పేరుకు తగినట్లు త్యాగము నీలో ఉన్నాది. అతని పేరు త్యాగరాజు. పేరుకు తగిన త్యాగము పూనాడు. ఆ సామాను తీసుకుంటే భోగరాజు అయిపోయి ఉండి. భోగరాజు రోగరాజు అయి ఉండేవాడు. రోగము అక్కరలేదు, భోగమక్కర లేదు. త్యాగమే జీవితమన్నాడు. మనమందరము త్యాగజీవితము గడపాలి. అదే మనకు భోగము అదే స్వర్గము. త్యాగముకంటె మించినది మరొకటి ఉన్నదా? కనుక త్యాగజీవులై ధనార్జన ఎక్కువ పెట్టుకోకుండా సాధ్యమైనంత వరకు కర్మలు ఆచరించి ఉద్యోగాలు చేసి అనేక రీతులుగా సేవలు చేయాలి. ఈ ఉద్యోగములు చేసుకుంటూ శాంతంగా జీవించండి.

**(తేదీ 30-09-1998న కుల్వంత్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam